రైతులకు సేవలు దూరం

- రైతు సేవా కేంద్రాల కుదింపు
- తెనాలి మండలంలో 19 నుంచి 13కు కుదించిన కూటమి ప్రభుత్వం

తెనాలిరూరల్: వ్యవసాయ సంబంధ సేవలను రైతుల ముంగిటకే తీసుకెళ్లేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గ్రామస్థాయిలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. రైతుల అన్ని సమస్యలు పరిష్కరించేందుకు ఆర్బీకేలు అప్పట్లో ఎంతోగానో ఉపయోగపడ్డాయి. రైతులకు స్థానికంగానే విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు, సబ్సిడీ విత్తనాలు తదితర సేవలు సులభతరంగా అందేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు భరోసా కేంద్రాలను రైతు సేవా కేంద్రాలుగా పేరు మార్చారు. రేషనలైజేషన్లో భాగంగా పాతశాలల తరహాలో వీటిని సైతం విలీనం చేపట్టడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

తెనాలి మండలంలో 19..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తెనాలి మండలంలో 19 ఆర్బీకేలను ఏర్పాటు చేశారు. లక్షలు విలువ చేసే అధునాతన సాంకేతిక సాయంతో పని చేసే కియోస్కోలను ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం తాజాగా రైతు సేవా కేంద్రాలను 19 నుంచి 13కు కుదించింది. మిగిలిపోయిన ఉద్యో గులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. ప్రస్తుతం కొల్లిపర మండలంలో 15 రైతు సేవా కేంద్రాలు పని చేస్తున్నారు. తెనాలి మండలంలో రైతు సేవా కేంద్రాల్లో అందించే సేవలకు ఇతర గ్రామాలకు వెళ్లాల్సి రావడంతో ఇబ్బందులు తప్పవని రైతులు వాపోతున్నారు. గతంలో ఏచిన్న పని అయినా స్థానికంగానే సులభంగా జరిగిపోతుండేదని గుర్తు చేసుకుంటున్నారు. విలీనం చేశాక సుదూరంగా వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. క్రాప్ బుకింగ్ ఆధారంగా పంట సాగు విస్తీర్ణం తక్కువగా ఉందనే నెపంతో రైతు సేవా కేంద్రాలను కుదించారనే ఆరోపణలు ఉన్నాయి.



బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తయిన ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్ భవనాలు



మున్నంగిలోని రైతు భరోసా కేంద్రం

నిలచిపోయిన ఆర్‌బీకే భవన నిర్మాణాలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిక నిర్మాణంలో ఉన్న ఆర్‌బీకే భవనాల పనులు అక్కడికక్కడే నిలచిపోయాయి. రైతు భరోసా కేంద్రాలను రైతు సేవా కేంద్రాలుగా పేర్లు మార్చడంలో ఉన్న శ్రద్ధ అప్పటికే నిర్మాణంలో ఉన్న భవనాలను పూర్తి చేయడంలో పాలకుల్లో కరువైంది. ఫలితంగా నిర్మాణాలు నిలచిపోయాయి. మండలంలోని మల్లెపాడు గ్రామంలో రైతు భరోసా కేంద్ర భవన నిర్మాణానికి రూ. 21.80 లక్షలు, వెల్‌నెస్ సెంటర్ కోసం రూ. 17.50 లక్షలు కేటాయించారు. బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తి చేశారు. బిల్లులు కొంత పెండింగ్‌లో ఉండడంతో అంగలకుదురుకు చెందిన కాంట్రాక్టరు పనులను మధ్యలోనే ఆపేశారు. నిధులు మంజూరై ఉన్నా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీటి నిర్మాణాల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. ఇక బుర్రిపాలెం గ్రామంలోనూ ఆర్‌బీకే భవన పరిస్థితి ఇదే విధంగా నిలచిపోయింది. రైతులకు ఎన్నో సేవలు అందించిన ఈ కేంద్రాలను కుదించడం, నిర్మాణంలో ఉన్న వాటిని పట్టించుకోకపోవడంపై రైతుల్లో అసహనం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ కేంద్రాల ద్వారా మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

క్లుప్తంగా

మురుగు కాల్వలు శుభ్రం చేశారు



సాక్షి ఎఫెక్ట్

తెనాలిటౌన్: కదలనంటున్న మురుగు కాల్వలు శీర్షికన సాక్షిలో బుధవారం ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. మున్సిపల్ అధికారులు అక్కడే సిద్ధార్థ కాలనీ చివరి రోడ్డులో మురుగు కాల్వలు శుభ్రం చేయించి మురుగు పారుదల చేపట్టారు. అదే విధంగా కాల్వల్లో పూడికతీత పనులు చేయించారు. కాల్వల్లో చెత్త చెదారం పేరుకుపోయి మురుగంతా రోడ్లపై చేరి దుర్వాసన వస్తుందని అధికారులు స్పందించి పూడికతీత పనులు చేపట్టాలని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ ఆవుల కోటయ్య విజ్ఞప్తి మేరకు సాక్షిలో కథనం ప్రచురించగా హెల్త్ ఆఫీసర్ ముప్పా యేసుబాబు స్పందించి సమగ్ర శానిటేషన్ చర్యలు చేపట్టారు.

రైలులో పర్సు మర్చిపోయిన ప్రయాణికుడు

తెనాలిరూరల్: రైలులో విజయవాడలో ఓ ప్రయాణికుడు పర్సు మర్చిపోయాడు. తెనాలి జీఆర్పీ పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు రైలులో పర్సును గుర్తించి తిరిగి ప్రయాణికుడికి అప్పగించారు. వివరాలిలా ఉన్నాయి. విజయవాడకు చెందిన ఓ కుటుంబం మంగళవారం అర్ధరాత్రి దాటాక నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడ రైల్వే స్టేషన్‌లో దిగింది. కుటుంబంలోని వ్యక్తి నగదు ఉన్న పర్సును దిండు కింద పెట్టి మర్చిపోయి దిగిపోయాడు. గమనించుకునే సరికి రైలు బయలుదేరి వెళ్లిపోవడంతో తెనాలి జీఆర్పీ ఎస్ఐ వెంకటాద్రికి సమాచారమిచారు. ఎస్ఐ డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్‌ను అప్రమత్తం చేసి రైలులో గాలించగా పర్సు కనబడింది. బుధవారం సదరు ప్రయాణికుడిని తెనాలి పిలిపించి పర్సును అప్పగించారు.

రైతులు పంటల బీమా చేయించుకోవాలి



దుగ్గిరాల: రైతులందరూ తప్పని సరిగా పంట బీమా నమోదు చేయించుకోవాలని.. దాని ద్వారా పంట నష్టపరిహారం లభిస్తుందని ఏవో ఆర్.విజయబాబు అన్నారు. బుధవారం చింతలపూడి గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన రైతులతో మాట్లాడారు. బీమా నమోదు చేయించుకుంటే పంట నష్టాల నుంచి రైతులు తేరుకోవచ్చునని ఆయన తెలిపారు.

మద్యం దుకాణంపై కేసు

ఫిరంగిపురం: మండల పరిధి బేతపూడి గ్రామంలోని హరికార్తికేయ మద్యం దుకాణంలో అధిక రేట్లకు మద్యం విక్రయిస్తున్నారంటూ బుధవారం ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ జి.యశోద తెలిపారు. సిబ్బందితో తనిఖీలు చేసి బాటిల్‌పై 10 రూపాయలు అధికంగా అమ్ముతున్నారంటూ కేసు నమోదు చేసి ఉన్నతాధికారులకు తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు.

కార్మికుల పనితీరుపై ఆకస్మిక తనిఖీ



దుగ్గిరాల: పారిశుద్ధ్య కార్మికులు ఏవిధంగా ప్రతి ఇంటి నుంచి నేరుగా గార్బేజ్ సేకరిస్తున్నారు అనే విషియంపై జిల్లా పంచాయతీ అధికారి కె.సాయి కుమార్ ఆకస్మిక తనిఖీని నిర్వహించారు. బుధవారం కంఠంరాజు కొండూరు గ్రామంలో ఆయన కార్మికుల పనితీరును పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో కె.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కె.జె. నెహ్రూ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి పనులపై దుగ్గిరాలలో సమీక్ష



దుగ్గిరాల: పలు అభివృద్ధి పనులపై దుగ్గిరాల మండలంలోని గ్రామ కార్యదర్శిలకు మండల స్థాయి సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. దుగ్గిరాల మండల కార్యాలయంలోని సమావేశ మందిరంలో పీ-4 బంగారు కుటుంబాలు, హౌసింగ్ పనులపై సమీక్షను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా పంచాయతీ అధికారి కె.సాయి కుమార్.. గ్రామ, మండల అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.

మైకా మినిస్ట్రీస్ సేవలు అభినందనీయం

అంబేడ్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహాం లింకన్

తెనాలి: పట్టణానికి చెందిన మైకా మినిస్ట్రీస్ సంస్థ అధినేత బిషప్ డాక్టర్ పాముల బజయ్య 62వ జయంతి రోజైన బుధవారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కొల్లిపర మండల గ్రామం సిరిపురంలో మైకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలోని అబెండెంట్ హాస్పటల్‌లో హెచ్‌ఐవీతో బాధపడుతున్న చిన్నారులకు ప్రొవిజన్స్‌ను పంపిణీ చేశారు. చర్మకార సోదరులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. దైవజనులకు సైకిళ్లను అందజేశారు. సంస్థ అధ్యక్షురాలు పాముల రవికుమారి ఈ సేవలను అందజేశారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంబేడ్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహాం లింకన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ పాముల బజయ్య మైకా మినిస్ట్రీస్ తరపున పేద జనులకు అందించిన సేవలను గుర్తుచేశారు. డాక్టర్ జంగం శ్యామ్, జైపాల్, దైవజనులు గోదా జైపాల్ సల్మాన్ మాస్టర్ కనపర్తి అనిల్, అక్కిదాసు కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. డాక్టర్ పాముల జస్టిస్, రిచార్డ్ అనూష పర్యవేక్షించారు.



దైవజనులకు సైకిళ్ల పంపిణీ చేస్తున్న దృశ్యం

కౌలు రైతు కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలి

ఏవో సుధీర్‌బాబు

తెనాలిటౌన్: కౌలు రైతులందరూ తప్పనిసరిగా కౌలు రైతు కార్డులు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.సుధీర్‌బాబు సూచించారు. బుధవారం రూరల్‌మండలం కంచర్లపాలెం, సోమ సుందరపాలెం గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి కె.సుధీర్ బాబు పాల్గొని వెద పెట్టిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులు కౌలు రైతు కార్డులు తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. పంట నమోదు ప్రక్రియ ప్రారంభమైనందున ప్రతి రోజు తప్పనిసరిగా ఈ-క్రాప్ చేయించుకోవాలని కోరారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద పంటలు ఇన్సూరెన్స్ చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కంచర్లపాలెం సర్పంచ్ కోపల్లె మణమ్మ, ఏఈవో, వీపీఏలు రైతులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఏవో సుధీర్‌బాబు

24వ మహాసభను జయప్రదం చేయాలి

తాడేపల్లి రూరల్: సీపీఐ మంగళగిరి నియోజకవర్గ 24వ మహాసభను జయప్రదం చేయాలని పార్టీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పిలుపునిచ్చారు. బుధవారం వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతయ్య మాట్లాడారు. ఈనెల 25వ తేదీన మంగళగిరిలోని తెనాలి రోడ్డులో గల మార్కండేయ కల్యాణ మండపంలో సీపీఐ మంగళగిరి నియోజకవర్గ 24వ మహాసభను నిర్వహించనున్నామని తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్‌లు హాజరు కానున్నారని అన్నారు. సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిన్ని తిరుపతయ్య

డ్రోన్ టెక్నాలజీని వినియోగించుకోవాలి

తాడేపల్లి రూరల్: డ్రోన్ టెక్నాలజీని వినియోగించుకుని వ్యవసాయ రంగంలో మార్పులకు శ్రీకారం చుట్టాలని టీడీపీ మండల అధ్యక్షులు దాసరి కృష్ణ అన్నారు. బుధవారం తాడేపల్లి రూరల్ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో రైతు మిత్ర గ్రూప్ సభ్యులు ధనేకుల వేణు, ధనేకుల రామ్ ప్రసాద్‌లకు 80 శాతం సబ్సిడీపై డ్రోన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగంతో సమయం, డబ్బు ఆదా అవుతుందని వివరించారు. కార్యక్రమంలో చిర్రావూరు గ్రామ అధ్యక్షులు కాసరగడ్డ శ్రీనివాసులు, మార్కెట్ యార్డు డైరెక్టర్ వీరిశెట్టి శ్రీనివాసరావు, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు అంకం కాళీకృష్ణ, ఏఈవోలు రమేష్ బాబు, పావని, డ్రోగో సంస్థ ప్రతినిధులు పృథ్వీరాజ్, రైతులు పాల్గొన్నారు.



పసుపు బాధిత రైతుల బాండ్లు పరిశీలన

దుగ్గిరాల: పసుపు రైతు బాధితుల నగదు పంపిణీ బాండ్లు, రైతు అకౌంట్ల పరిశీలన కార్యక్రమం మూడో రోజు కొనసాగింది. బుధవారం తెనాలి సబ్ కలెక్టరు కార్యాలయం కేంద్రంగా సంబంధిత రైతుల నుంచి వారి వివరాలను ఉన్నత శ్రేణి కార్యదర్శి జె.వి. సుబ్బారావు పరిశీలించారు. వారి ఖాతాలను నిర్ధారించిన తర్వాతనే రైతులకు నగదును జమ చేస్తున్నారు. మొత్తం 346 రైతులు ఉండగా.. 322 మంది రైతులకు ప్రక్రియ పూర్తి చేసి వారికి నగదు అందించామని, మిగిలిన రైతులు కూడా త్వరగా వచ్చి నష్టపరిహారం తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రక్రియను సబ్ కలెక్టరు వి.సంజనా సింహా పర్యవేక్షిస్తున్నారు.



బాండ్లను పరిశీలిస్తున్న యార్డు సెక్రెటరీ సుబ్బారావు

నేడు తెనాలిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

తెనాలిటౌన్: 11 కె.వి.కొత్త లైన్ వర్క్ పనులు జరుగుతున్న కారణంగా గురువారం తెనాలిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆశాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ ఆశోక్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెనాలి పట్టణ, జగ్గడిగుంటపాలెం ఏపీటిడ్కో హౌస్ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి, సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని చెప్పారు. వినియోగదారులు డిపార్ట్‌మెంట్ వారికి సహకరించాలని కోరారు.

నేడు బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ పై సమావేశం

కొల్లిపర: బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ అనే కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం 4 గంటలకు మండలస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు కళ్ళం వెంకటప్పారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్యే శివకుమార్ అధ్యక్షతన మండల కేంద్రమైన కొల్లిపరలోని పాలకేంద్రం కల్యాణ మండపంలో సమావేశం జరుగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి పాల్గొని ప్రసంగించనున్నారు. కావున మండలంలోని వైఎస్సార్ సీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

పుట్టింటికని బయల్దేరి అదృశ్యం

తెనాలిరూరల్: వివాహిత అదృశ్యమవడంపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కొలివరం గ్రామానికి చెందిన వివాహిత దుర్గ తాను మచిలీపట్నంలోని తన పుట్టింటికి వస్తున్నట్లు తెనాలి బస్టాండ్ నుంచి కుటుంబ సభ్యులకు మంగళవారం ఫోన్ చేసింది. అక్కడికి చేరుకోకపోవడంతో వారు టూ టౌన్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాయక్ తెలిపారు.

చదువుపై శ్రద్ధ చూపాలి

తాడేపల్లి రూరల్: విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపాలని తాడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతిరెడ్డి సూచించారు. బుధవారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ విమల్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థి దశలో ఇతర వ్యాపకాలపై దృష్టి మళ్లితే భవిష్యత్ అంధకారం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగంలో బదిలీలు సాధారణం

కాకుమాను: ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు సర్వ సాధారణమని ఎంఈవో కె.ఎఫ్.కెన్నడీ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసి బదిలీ అయిన సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న కెన్నడీ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తిలో బదిలీలు సాధారణమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పని చేసిన బి.సత్యం బదిలీపై వెళ్లగా ఆయనను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టాలి



ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

గుంటూరు రూరల్: నూతనంగా నిర్మాణం చేసే బహుళ అంతస్తు భవనాలు తగిన డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేసుకుని.. నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టాలని, లేకుంటే మార్టిగేజ్ మంజూరు చేయమని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం ఆయన గోరంట్ల, గాయత్రీ నగర్ ప్రాంతాల్లో ఆక్యుపెన్సి సర్టిఫికెట్‌కి దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి, డ్రైనేజీ కనెక్షన్ లేని వాటికి మార్టిగేజ్ మంజూరు నిలిపివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభు త్వం నిర్దేశించిన నిబంధనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాల నిర్మాణాలు జరగాలని అన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. అనంతరం చౌడవరంలోని సీఆర్ కాలనీలో పర్యటించి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

జేఎంజే మహిళా కళాశాలలో ఎన్నికల సందడి

తెనాలిటౌన్: విద్యార్థినులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ఉన్నంతంగా రాణించాలని జేఎంజే మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ శాంత పేర్కొన్నారు. బుధవారం స్థానిక జేఎంజే మహిళా కళాశాలలో పార్లమెంటరీ, అసెంబ్లీ ఎన్నికల తరహాలో కాలేజ్ లీడర్స్, క్లాస్ లీడర్స్, వివిధ కమిటీల్లో సభ్యులు ఉండేందుకు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 50 మంది పైగా విద్యార్థినులు పోటీ చేశారు. వీరికి యాజమాన్యం ఎన్నికల గుర్తును తయారు చేసి ఇవ్వగా ప్రతి విద్యార్థినీ మాకు ఓటు వేయండి అని ఎన్నికల మాదిరిగా అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. విద్యార్థులందరూ ఎన్నికల సందడితో అమూల్యమైన ఓటు వినియోగించుకున్నారు. రాబోయే రోజుల్లో లీడర్లు ఎదగడానికి ఈ ఎన్నిక ప్రక్రియ దోహద పడుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ శాంత అభిప్రాయపడ్డారు. ఎన్నికల సిబ్బందిగా కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది వ్యవహరించారు. ఎన్నికల ఫలితాలను గురువారం తెలియజేస్తామని ప్రిన్సిపల్ తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ రోజ్‌లీనా, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



కళాశాలలో జరుగుతున్న ఓటింగ్ ప్రక్రియ



బ్యాలెట్ బాక్స్‌లో ఓటు వేస్తున్న విద్యార్థినులు

భూసార పరీక్షల మేరకు ఎరువులు వాడాలి

హనుమాన్‌పాలెం(కొల్లిపర): రైతులు ముందస్తుగా భూసార పరీక్షలు చేయించుకుని తద్వారా తద్వారా అధికారుల సూచన మేరకు ఎరువులు వాడాలని వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని అన్నవరం, హనుమాన్‌పాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా పంటలు సాగు చే స్తే రైతులు ఆశించిన దిగుబడి సాధించవచ్చునారు. కౌలు రైతులు కౌలు కార్డుల కోసం తహసీల్దార్‌కు ఈనెల 30వ తారీకు లోపల దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రధాని మంత్రి ఫసల్ బీమా కింద వరి ఎకరానికి రూ.800 రూపాయలు, మినుము పంట ఎకరానికి రూ.200 రూపాయలు ఆగస్టు 15వ తారీకు లోపుల రైతులు చెల్లించి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, ప్రతి గ్రామంలో వ్యవసాయాధికారులు పంట నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కావున రైతులు సరైన ద్రవపత్రాలు వ్యవసాయశాఖ సింబ్బందికి అందించి వెంటనే పంట నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఏవో శ్రీనివాసరెడ్డి

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ-4 కార్యక్రమం

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

మేడికొండూరు: ప్రభుత్వం, దాతలు, ప్రజల భాగస్వామ్యంతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని.. అందుకు రాష్ట్ర ప్రభుత్వం పీ-4 కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. బుధవారం మేడికొండూరులోని వేణుగోపాల స్వామివారి దేవస్థానం కల్యాణ మండపంలో జరిగిన పీ-4 కార్యక్రమం గ్రామ సభ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధన దిశగా నిర్దేశించుకున్న లక్ష్యాలలో పేదరిక నిర్మూలన ముఖ్యమైన అంశమని తెలిపారు. గ్రామ సభ అనంతరం ఆమె పలు సమస్యలను స్థానికుల నుంచి అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జెడ్పీ సీఈవో జ్యోతిబసు, సీపీవో శేషశ్రీ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి కె.నాగేశ్వరరావు, జిల్లా సహకార శాఖ అధికారి వీరాచారి, ఎంపీడీవో ప్రభాకర రావు, తహసీల్దారు హరిబాబు, ఈవోపీఆర్డీ పూర్ణ శంకర రావు, సర్పంచి నాగమణి, గ్రామ పెద్దలు పాముల పాటి శివ, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ నాగలక్ష్మి

కార్మికులకు త్వరలోనే న్యాయం జరుగుతుంది

తాడేపల్లి రూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు త్వరలోనే న్యాయం జరుగుతుందని.. న్యాయస్థానంపై గౌరవం ఉందని సీఐటీయూ నాయకులు వేముల దుర్గారావు అన్నారు. బుధవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలు 232వ రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరాన్ని యూనియన్ నాయకులు కె.స్టీవెన్, ఆదినారాయణలతో కలిసి సందర్శించి కార్మికులకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా స్టీవెన్ సిమెంట్ ఫ్యాక్టరీ కేసు విచారణపై అమరావతి హైకోర్టులో జరిగిన విచారణను కార్మికులకు వివరించారు. కేసు రెండు వారాలకు వాయిదా వేశారని.. త్వరలోనే ముగింపునకు రానున్నదని తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు రిబ్కా, కొండ వెంకటరమణ, లక్ష్మి, రోజా, అంకమ్మ, గురవయ్య, ఖాసిం, పిచ్చయ్య, హగ్గయ్య, తదితరులు పాల్గొన్నారు.



దీక్షలకు మద్దతు తెలియజేస్తున్న నాయకులు

నిర్మానుష్య ప్రాంతంలో బైక్ చక్రాలు తొలగింపు

పెదకాకాని: చాకచక్యంగా బైక్‌లు కాజేస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుంది. పెదకాకాని పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలువురి బైక్‌లు మాయం అవుతున్నప్పటికీ కొన్ని మాత్రమే కేసులు నమోదవుతున్నాయి. పెదకాకాని రైల్వేహాల్ట్ సమీపంలో ఉన్న నిర్మానుష ప్రాంతంలో కొత్త ద్విచక్ర వాహనం నిలిపి ఉంది. ఆ బైక్‌కు రెండు చక్రాలు, బ్యాటరీ, పలు స్పేర్‌స్పాట్‌లు తొలగించి ఉన్నాయి. ఈ బైక్‌ను అనకాపల్లి ప్రాంతం నుంచి దొంగిలించి పెదకాకాని ఏరియాకు తీసుకు వచ్చి ముళ్ల పొదల్లో వదిలేశారని.. బైక్‌లోని విలువైన సామాన్లను తొలగించి తీసుకు వెళ్లి ఉంటారని సమాచారం. అలానే నెల రోజుల క్రితం పెదకాకాని రైల్వేహాల్ట్ వద్ద పెట్టి వెళ్లిన బైక్ ఇప్పటికీ అలానే ఉంది. నాలుగు నెలల కిందట వెనిగండ్ల, అగతవరప్పాడు గ్రామాల మధ్య నిర్మానుష ప్రదేశంలో మరో బైక్‌కు గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు.



రైల్వేహాల్ట్ సమీపంలో ముళ్లపొదల్లో చక్రాలు లేని బైక్

ఉదిత్ ప్రధాన్‌ను వెంటనే శిక్షించాలి

పెదకాకాని(ఏఎన్‌యూ): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎన్ఎస్‌యూఐ ఒరిస్సా రాష్ట్ర అధ్యక్షుడు ఉదిత్‌ప్రధాన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వర్సిటీ ఏబీవీపీ ఉపాధ్యక్షుడు హేమంత్‌రామ్ మాట్లాడుతూ.. ఒరిస్సాలో 19 ఏళ్ల యువతిపై అత్యాచారం చేసిన ఎన్ఎస్‌యూఐ ఒరిస్సా రాష్ట్ర అధ్యక్షుడు ఉదిత్ ప్రధాన్‌ను వెంటనే శిక్షించాలని కోరారు. ఎన్ఎస్‌యూని దేశమంతటా బ్యాన్ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్‌యూఐ పేరుతో విద్యార్థులపై దాడులు చేయాలని నేర్పిస్తుందా అని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.